తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
10 మే 2025
సంపుటి : 2
సంచిక : 302
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఖమ్మం,మే9(తరంగాలు)
ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని..

- మిగతా 2లో పేజిలో


2లో

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,మే9(తరంగాలు)
పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక-వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం

## పేరంటాలు కోరిక తీర్చిన పవన్

పార్టీ కార్యాలయంలో కలసి భోజనం
చీరతో పాటు లక్ష నగదు బహుకారణ





## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

- త్రివిధ దళాలతో ప్రధాని భేటీ
- గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా
- తోణ చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ



## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

గురుద్వారాలపై దాడులకు చెక్
అబద్దాల ప్రచారంతో ప్రపంచాన్ని నమ్మించే యత్నం
విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్


2లో



## ఆర్మీ హెడ్ క్వార్టర్స్..

### విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాక్కు కోలుకోలేని నష్టాం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు

న్యూఢిల్లీ,మే9 (తరంగాలు)
భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను

- మిగతా 2లో పేజిలో



## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

హైదరాబాద్,మే9(తరంగాలు)
మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్-2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా

- మిగతా 2లో పేజిలో

## ఢిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం



సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం

## యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు


2లో

- దౌత్యమార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలి
- ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
శనివారం 10-5 -2025

## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

హైదరాబాద్,మే9: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,

ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు.

## యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు

న్యూఢిల్లీ,మే9ఏ సమస్యకు యుద్ధం పరిష్కారం కాదని, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎఐఎంపిఎల్‌బి శుక్రవారం పేర్కొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతపై బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదం మరియు అమాయక పౌరుల హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఇస్లామిక్ బోధనలలో, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రంథాలలో, మానవ విలువలలో ఉగ్రవాదానికి స్థానం లేదని పేర్కొంది. ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చలు, ఇతర దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదన్నది కూడా వాస్తవమని పేర్కొంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై ఎఐఎంపిఎల్‌బి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. గురువారం జరిగిన ఆఫీస్ బేరర్ల ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు- తెలిపింది. తమ 'సేవ్ వక్ఫ్ క్యాంపెయిన్'ను యథావిధిగా కొనసాగిస్తామని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బహిరంగ సమావేశాలు , కార్యక్రమాలను మే 16 వరకు వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది.

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం



కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబందు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ-సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబందు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత
టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫేల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫేల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

(మొదటి పేజి (తరువాయి)

మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు
అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది.









నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు
అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది.

## ఆర్మీ హెడ్ క్వార్టర్స్..
## విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.
ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం.

# పేరంటాలు కోరిక తీర్చిన పవన్



అమరావతి,మే9: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతే కాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ- సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారితో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.

## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

న్యూఢిల్లీ,మే9: భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్షయంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ,మే9 భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం..
భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎ స్ఎఫ్, హోంశాఖలోని సీనియ ర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొ డుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 10-5 -2025

## మహా యాగం కార్యక్రమానికి పెద్దిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



నర్సంపేట మే 09 తెలంగాణ : నర్సంపేట పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సర్వపురం గ్రామం నందు ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరుపబడుతున్న హనుమాన్ మహాయాగం కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని శుక్రవారం ఆహ్వానించారు. ఈ మేరకు మహెూత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రికను పెద్దికి అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బి.ఆర్.ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, పోతిరెడ్డి నరసింహారెడ్డి, కూచన రాజు, బుద్దే లక్ష్మీనారాయణ, దుబ్బాక నరసింహారెడ్డి, ఎర్రబెల్లి మల్లయ్య మరియు కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కూనూర్ పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి




జఫర్గడ్ ప్రతినిధి, మే 9,(తరం గాలు):సమ్మర్ క్యాంపు, పి టి మీటింగ్ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ రఘునం దన్ రెడ్డి  కూనూర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు, తల్లి తండ్రులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం మొదటి సారిగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ క్యాంపులో ఇండోర్, ఔట్డోర్ ఆటలలో మంచి మెలకువలతో పాటుగా, చిత్రలేఖనం, డాన్స్, సంగీతంలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం ప్రతి రోజు పిల్లలకు పంపిణీ చేసే స్నాక్స్ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రమేష్ బాబు, అలీ, పి డి సాయిలు, ఇన్స్ట్రక్టర్స్ సాంబరాజు, విజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, శ్రీలత పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే సమాజాన్ని మరింత భద్రత

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ మే 9 తరం గాలు: భారతదేశ వ్యాప్తంగా గా నెలకొన్న యుద్ధ వాతావ రణ మరియు సరిహద్దు జిల్లాలో మావోయిస్టుల అలజ డులా నేపథ్యంలో నిఘా మరింతగా బలపరిచేందుకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో  భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుంది.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు (వెహికల్ చెకింగ్స్) నిర్వహించడం జరిగింది. సాయంత్రం మరియు రాత్రి వేళల్లో సడెన్ చెకింగ్స్ (సుర్ప్రిసెచిక్స్) నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి విచారణ చేయడం జరుగుతుంది.బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బలగాలతో నిఘా చర్యలను ముమ్మరం చేయడం జరిగింది.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచబడింది.గ్రామ స్థాయిలో పోలీస్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ,జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సూచనలుప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, సంచయాలు లేదా కార్యకలాపాలు కనిపించిన పక్షంలో వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు. మీ సహకారం వల్లే మేము సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలము అని తెలిపారు.

## మర్రి యాదవరెడ్డి ని పరామర్శించిన హరీష్ రావు



నర్సంపేట మే 09 తరంగాలు: మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తో కలిసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హనుమకొండ టీచర్స్ కాలనీలోని యాదవ రెడ్డి స్వగృహంలో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## అమ్మవారి సన్నిధిలోధన ఫల పూజ







జఫర్గడ్ ప్రతినిధి, మే 9,(తరంగాలు): వాసవిమాత సన్నిధానంలో ఆర్యవైశ్య మహిళలు ధన,ఫల,పుష్పములతో పూజాది కార్యక్రమములు నిర్వహించారు.మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘంలో  గత మూడు రోజుల నుండి మరిపెడ వాసవీ పీఠం అధిపతి అనీల్ నేతృత్వంలో  పూజా కార్యక్రమ ములు నిర్వహిస్తున్నారు. గురువారం  భక్తి శ్రద్ధలతో 108 ఫలములు,పుష్పములు,నాణెములతోమహిళలు,పూజలు  నిర్వహించారు.జగతి మొత్తం పూలు,పండ్ల వృక్షాలతో కళకళలాడాలని, ప్రజలు పేదరికంలో ఉండకూడదనేది ఈ పూజ యొక్క విశిష్ఠత అని పౌరోహితులు అనీల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ

### ఎస్సై మాలోత్ సురేష్



నర్సింహులపేట,మే 9 తరంగాలు : భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండల వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేశ్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అనుమానిత వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. భారత్,పాకిస్తాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.


## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలి

### - ఎమ్మెల్యే మురళీనాయక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) వినతి



మహబూబాబాద్, మే 9, తరంగాలు: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు అందజేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కోరారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని, వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇంకా సుమారుగా ఎనభైమంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ప్రస్తుతం మహబూబాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నారని, వారందరికీ ఇంటిస్థలాలు ఇప్పించాలని, ప్రజాప్రభుత్వంలో పాత్రికేయులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో జర్నలిస్ట్ లు కూడా వారి, వారి నివాస గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తులు చేసుకున్నారని, ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలకు సూచన చేసి అర్హులైన జర్నలిస్ట్ లందరికీ మొదటి జాబితాలోనే ఇండ్లు వచ్చే విధంగా సహకరించాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) విజ్ఞప్తి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ సానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకుని, అర్హత కలిగి ఉంటే ఖచ్చితంగా ప్రదమప్రాదాన్యత జర్నలిస్ట్ లకు ఇస్తానని మాట ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల అంశాన్ని కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తానని, జాబితాపై చర్చించి, జిల్లా అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.


## నూతన దంపతులకు వన్నాల ఆశీర్వాదం





వర్ధన్నపేట ప్రతినిధి, మే 09,తరంగాలు : నూతన దంపతులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆశీర్వదించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మాజీ దేవస్థాన చైర్మన్ ఏరుకొండ వేణుగోపాల్ రావు కుమారుడు సాత్విక్ వివాహ రిసెప్షన్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాలవెంకటరమణ హాజరైనూతన దంపతులను ఆశీర్వదించారు. వీరితో పాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా , మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు తక్కలపెల్లి శ్రీదేవి,బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి , జిల్లా నాయకులు నాంపల్లి యాకయ్య , పెంచాల హేమలత , తాళ్ల పెల్లి రమేష్ , మొడెం రఘు మాధవ్,  జోగులా సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



ఖమ్మం జిల్లా బ్యూరో మే9(తరంగాలు) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తారు.తొలుత ఉదయం 11 గంటలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.ఆ తర్వాత మధ్యాహ్నం 3:30గంటలకు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో.. కార్మికుల సమస్యలపై అధికారులతో చర్చిస్తారు.ఆ తర్వాత 6 గంటలకు చుంచుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారు .అనంతరం పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఈ మేరకు ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటన వెలవడింది.

# శ్వేత చిత్రపటానికి ఎమ్మెల్యే నాగరాజు నివాళి







హనుమకొండ ప్రతినిధి, మే 09,తరంగాలు: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జక్కుల శ్వేత చిత్రపటానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళులర్పించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాల్పూర్ కి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) జక్కుల రాజాబాబు సతీమణి జక్కుల శ్వేత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.శుక్రవారం వారి దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని శ్వేత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన

### శిక్షణ ఎస్సై దివ్య



పాలేరు ఆర్సీ,09 మే,(తరంగాలు ). కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో నేషనల్ హైవే పైకి వచ్చే ప్రయాణికులు, రోడ్డు దాటుతున్న ప్రజలు ప్రమాదాల పట్ల అవగాహన కల్గి ఉండాలని, కూసుమంచి శిక్షణ ఎస్సై దివ్య ప్రజలకు సూచించారు. శుక్రవారం నాయకన్ గూడెం రైతు వేదిక వద్ద రైతులతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనింగ్ ఎస్సై దివ్య మాట్లాడుతూ నేషనల్ హైవే లో వాహనాలు వేగంగా వెళ్తుంటాయని, ప్రజలు తొందరపడి హైవే దాటేందుకు ప్రయత్నం చేయొద్దన్నారు. అలాగే హైవే పైకి గేదేలు, ఆవులు, జీవాలు ఎక్కువ వస్తుంటాయని, ముఖ్యంగా గేదేలు రోడ్డు పైకి రావడం, నల్లగా ఉండటంతో రాత్రి వెళ్ళలో కనిపించకుండా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల గేదేలకు రేడియం స్టిక్కర్ లను అతికించాలని, కొమ్ములకు రేడియం స్టిక్కర్ లను అతికించాలని, లేదంటే కలర్స్ వేయాలని సూచించారు. గేదెలు, ఆవులు రోడ్డు పైకి రాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రమణ్యం, రూట్ మేనేజర్ కొండలరావు, కార్తీక్, సతీష్ యాదవ్, వేణు, సురేష్ ,మధు, రహదారి భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరంసీఎం రిలీఫ్ ఫండ్,.

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ.మే 9. తరంగాలు ప్రతినిధి: వెల్దండ మండలం తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇటీవల వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామంలోని రాయకంటి గిరి రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురి కావడం జరిగింది.వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శుక్రవారంగోళి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన (అరవై వేల రూపాయలు) 60,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,చంద్రమోహన్ రెడ్డి,మాజీ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జోగయ్య, మధుసూదన్ రెడ్డి,కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి,కొండల్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,జంగ్లీఆనంద్,ప్రవీణ్, శ్రీనివాసులు,రాజేంద్రప్రసాద్,రాజు,రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద...



వర్ధన్నపేట ప్రతినిధి:మే09,తరంగాలు:

భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి(ఆర్వోఆర్) చట్టం అమలులో భాగంగా వర్ధన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసింది.ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను ,రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.భూ సమస్యలు ఉన్నవారు రెవె న్యూ సదస్సులో దరఖాస్తులు అందజేసి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





పేర్కొన్నారు. నిరుపేదను పారదర్శకంగా ఎంపిక చేయాలి చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుని ఎంపికకు క్షేత్ర స్థాయిలో స్థితిగతులను పరిశీలించి నిబంధనల మేరకు అత్యంత నిరుపేదను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ విజయ్ సాగర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలకు హాజరైన పెద్ది





నర్సంపేట మే 09 తరంగాలు : నర్సంపేట నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నారు ఖానాపురం మండలం నాజీ తండా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కీరు నాయక్ బుజ్జి దంపతుల కుమారుడు అజయ్ నాయక్ మౌనిక వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎల్లబోయిన వినోద అశోక్ దంపతుల ఏకైక కుమారుడు శివకుమార్ రవళిల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పెద్ది హాజరై నూతన వధూవరులను



ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పల్లె వెంకన్న గౌడ్ రమ దంపతుల కుమార్తె వెన్నెల సంజీవ గౌడ్ ల వివాహం పట్టణంలోని మార్ ఫంక్షన్ హాల్లో జరగగా వారి వివాహ కార్యక్రమానికి పెద్ది హాజరై నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మాజీ ప్రజా ప్రతినిధులు క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ బాధ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామి అభివృద్ధికి రామా శ్రీను వితరణ..

### రూ.2లక్షల వ్యయంతో దేవాలయం అభివృద్ధికి సాయం

### నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

పాలేరు ఆర్సీ,09 మే (తరంగాలు).

పాలేరు నియోజకవర్గంలో జీళ్ళచెరువు గ్రామం లో చిన్న తిరుపతిగా పేరుగాంచిన జీళ్ళచెరువు శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ప్రముఖ వ్యాపారవేత్తలు నాగండ్ల వెంకటేశ్వరరావు, బైరిశెట్టి రమేష్ కలిసి రూ. 2లక్షలను వితరణ చేశారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా శ్రీను ను కలిసి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా, వెంటనే స్పందించిన రామా శ్రీను, వారి మిత్రులు దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని హామీనిచ్చారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం దేవాలయంకు వచ్చిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ఆలయం పరిధిలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులు చేస్తామని హామీనిచ్చారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయం అవరణంలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద స్లాబ్ నిర్మాణానికి,



శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేయగా, చైర్మన్ భర్త లక్ష్మినారాయణ, దేవాలయం జూనియర్ అసిస్టెంట్ మురళీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ మా చిన్ననాటి నుంచి జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను దర్శనం చేస్తూ, ఆ దేవుని పేరుతో ఎదిగామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతుగా నా స్నేహితులతో కలిసి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ లో కూడా దేవాలయం



అభివృద్ధికి సహకరిస్తామని హామీనిచ్చారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి సహకరిస్తున్న రామా శ్రీనివాస్ కి, వారి స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఆలయ డైరెక్టర్ బాల బోయిన శ్రీనివాస్, గ్రామస్థులు వేముల యాదగిరి, చిన్నపొంగు శ్రీను, అర్చకులు రాధాకృష్ణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్ లలో అవకతవకలు జరిగితే సహించేది లేదు

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

## రాష్ట్రంలోని గోడౌన్ మేనేజర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 9(తరంగాలు) ఖమ్మం: హైదరాబాద్ నాంపల్లి లోని గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో నుంచి రాష్ట్రంలోని గోడౌన్ ల మేనేజర్ లతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ గోడౌన్ లలో అవినీతి కి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం సంస్థ మీద ఉన్న నమ్మకంతో గోడౌన్ లలో నిల్వ చేస్తుందన్నారు,నిర్మాణం లో ఉన్న గోడౌన్ ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు,రాష్ట్రంలో రైతాంగానికి అవసరమైన గిడ్డంగులను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.వేసవి కాలంలో హామాలీలకు ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో యండి కోర్రా లక్ష్మి,జనరల్ మేనేజర్లు ఆనంద్ కుమార్,వెంకటేశ్వర్లు ,యస్.సి .శ్రీనివాస్,జయప్రకాష్ రెడ్డి,డి.ఈ.రాజు,శ్రీనివాస్,ప్రసాద్,ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# జవాన్లకు ఘనసన్మానం


## మాజీ ఎంపీ పీ..



పాలేరు ఆర్సీ.09మే.(తరంగాలు ). కూసుమంచి మండలం లోని గోరీలపాడు తండలో భారత జవాన్లుగా పనిచేస్తున్న బానోతు భాస్కర్ మరియు తేజావత రమేష్ లు నెల రోజులు సెలవు తీసుకొని గ్రామానికి వచ్చారు. నిన్నటి నుంచి జరుగుతున్న భారత్ పాకిస్తాన్ యుద్ధం వలన ఈ జవాన్లకు కేంద్ర ప్రభుత్వం సెలవును క్యాన్సిల్ చేసింది. రేపు ఉదయం వీరు తిరిగి తమ వీధిలో చేరటానికి బయలుదేరి పోతున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన గోరీలపాడు తండా గ్రామవాసులు ఆ ఇద్దరు జవాలను పాఠశాల ఆవరణంలో వాళ్లకు శాలువతో సన్మానం చేసి ధైర్యం చెప్పి చెప్పడం జరిగినది.మాజీ ఎంపీపీ శ్రీనివాస్ . మాట్లాడుతూ భరత భూమిని రక్షణ కల్పించడంలో మన గ్రామం నుంచి మీరు వెళ్ళటం మాకు చాలా గర్వకారణంగా అని అన్నారు. దేశ మును కాపాడటానికి మీ సహసక్తులుగా కృషి చేసి ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరీలపాడుత%శీ%డపాడు గ్రామపంచాయతీ అభివృద్ధి సహకార సంఘం చైర్మన్ బాణోత్ బాసునాయక్, అధ్యక్షులు తేజావత్ రామకోటి, ప్రధాన కార్యదర్శి బానోత్ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు బాబు నాయక్, లచ్చిరెడ్డి నాయక్, శ్రీను నాయక్,రవిరాథోడ్, జీవన్ నాయక్,బాబు, కుమార్,గుట్ట,రవి,ఉద్యోగ సంఘాల నాయకులు తేజావత్ భాస్కర్, మల్ల, వెంకన్న, ఉపేందర్, వెలుగుశ్రీను, విజయ్, ఇందిరా మరియు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ళు కేటాఇస్తాం..

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్..





చెన్నారావుపేట మే 9 (తరంగాలు)అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తామని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు... మండల కేంద్రం ఈర్యా తండా కి చెందిన గుగులోత్ రమాదేవిరాజ్యోటి కి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం భూమి పూజ చేసి ముగ్గు పోశారు..ఈ సందర్భంగా నన్నెబోయిన రమేష్ యాదవ్ అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ కంది నారాయణ రెడ్డి మారెల్లి కుమారస్వామి గుగులోత్ రాంధన్ రాజు కిషన్ గణేష్ నరేష్ రాజు మమత యాకమ్మ తా సలేంద్ర చారి పైడి రాజు వజ్జంతి రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టులపై దాడిచేయడం దుర్మార్గచర్య

## ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్టులు

## సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన ఖమ్మం జర్నలిస్ట్ యూనియన్‌లు




ఖమ్మం జిల్లా బ్యూరో మే 9 (తరంగాలు) ఖమ్మం : జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్టలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు.సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు.పత్రికా స్వేచ్ఛపై,జర్నలిస్టలపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు.

జర్నలిజంపై ముప్పేటదాడి..

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు,ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు.ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు. మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు.టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు.ఇటీవలి కాలంలో జర్నలిస్టలపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు,ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు.ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు.సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద,వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు.సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో,అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు.ధనుంజయ్‌రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్టలను బెదిరించాలి.వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్టలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్టలపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, బాధ్యులు గుద్దేటి రమేష్,కొరకొప్పుల రాంబాబు,యలమందల జగ దీష్,టీఎస్ చక్రవర్తి,టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు,కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,బాధ్యులు మోహిద్దీన్,శివా నంద,టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్,దువ్వా సాగర్,ఆవుల శ్రీనివాస్,కూరాకుల గోపి,వేగినాటి మాధవరావు,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్,బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ,సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్,సాక్షి ఏసీఎం శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు,సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్,పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ,వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# వృద్ధుల మధ్య డా.అనితా రెడ్డి-కరుకాల రాంరెడ్డి దంపతుల షష్టిపూర్తి వేడుకలు





హన్మకొండ ప్రతినిధి, మే 09,తరంగాలు :అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి , కరుకాల రాంరెడ్డి దంపతుల షష్టిపూర్తి వేడుకలను కె యూ దగ్గర లోని లార్డ్ వృద్ధ ఆశ్రమంలో వృద్ధుల మధ్య నిర్వహించుకున్నారు. ముందుగా మద్య కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి కరుకాల రాంరెడ్డి మాట్లాడుతూ రాంరెడ్డి 60 సంవత్సరాల పుట్టిన రోజు, జీవితంలో ప్రతి ఒక్కరికి విషేశమైన షష్టిపూర్తి వేడుకలు ఈ వృద్ధుల మద్య జరుపుకోవడం సంతోషంగా ఉందని,వారి ఆశీర్వాదములు మాకు ఆనందాన్ని సంతృప్తిని కలిగించాయని అన్నారు.గత 30 సంవత్సరాలుగా తమ జీవితంలోని ముఖ్యమైన రోజులను ఇలా వృద్ధులు, అనాధలు, ,దివ్యాంగుల మద్యనే చేసుకుంటున్నామని వీరికి తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని తెలిపారు. మానవ సేవనే మాధవ సేవ అని వృద్ధులల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో వ్యవహరించాలని అన్నారు.పార్టీల పేరిట డబ్బులు వృథాగా కర్చు చేసేకంటే ఇలా అందరికి సంతోషాన్నిచ్చేలా ప్రతి ఒక్కరూ తమ జన్మదినోత్సవాలు, ఇతర ముఖ్యమైన దినోత్సవాలని ఇలా వృద్ధులు, దివ్యాంగులు అనాధల మద్య చేసుకోవడం వీరి పట్ల ప్రేమగా వ్యవహరిస్తే వీరికి అందరూ ఉన్నారన్న భావన కల్పించిన వారమవు తామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.పది మందిని ఆనంద పరచడమే నిజమైన సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలుగా రాని నీటిని పది రోజుల్లో తెప్పించిన తుమ్మల యుగంధర్



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 9(తరంగాలు) ఖమ్మం: 3టౌన్ ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిచేసిందో ఇది చాలు నాడు ఖమ్మం అభివృద్ధి ప్రదాత,అపరబగీరథుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ,జననేత డా”తుమ్మల యుగంధర్ ఏప్రిల్ 19 న త్రిటౌన్ పర్యటనలో బాగంగా 32 వ డివిజన్ సందర్శించారు.మున్సిపాలిటీ పంపుల కనెక్షన్లు లేక త్రాగటానికి మంచినీరు లేక అలమటించే ఆడబిడ్డల కష్టాలు చూసి చలించిపోయాడు.తక్షణమే అధికారులతో మాట్లాడి మరునాటి నుండే ఏప్రిల్ 20 పంపులకోసం లక్షల రూపాయలతో ఇంటికి ఇంటికి తాగు నీరు అందించే పనుల ప్రారంభించారు.త్వరితగతిన పూర్తి అయ్యేలా సూచనలు చేస్తూ,పేదల కోసం ప్రతిరోజూ ప్రత్యేక చొరవతో మంచినీటి పంపుల పనిని మానిటరింగ్ చేస్తూ మే 3 న కేవలం పదమూడు రోజుల్లోనే ఆడబిడ్డలకు మంచినీరు అందించిన మహానుభావుడు.రాజకీయ నాయకులకే దిక్సూచిలా నిలచిన అతని పనితనం సమ సమాజానికి ఆచరణీయం,నవతరం యువనాయకుడు,పేదల పెన్నిధి,అపర భగీరధుడు,తండ్రికి తగిన వారసుడు,ప్రజా నాయకుడు,తుమ్మల యుగంధర్ ,అలాగే ఇందిరమ్మ ఇల్లు,ఉచిత విద్యుత్తు,సన్న బియ్యం పథకం,రాజీవ్ యువవికాస పథకం,ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అర్హులకు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి..

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య...

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య...


తాళ్లపూసపల్లి గ్రామంలో బడిబాట..



కేసముద్రం, మేం 9,( తరంగాలు)పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, అన్నారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగా మే నెలలో ప్రతి శుక్రవారం 9,16,23,30 జూన్ 6 తేదీన అన్ని పాఠశాలల్లో పిటిఎం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జారీచేసిన ఆదేశానుసారము శుక్రవారం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, ఉపాధ్యాయులు తాళ్లపూసపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న తల్లిదండ్రుల వద్దకే వెళ్లి అక్కడే సమావేశాన్ని నిర్వహించి,విద్యార్థులను తమ పాఠశాలకు పంపించాలని కోరారు. పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తల్లిదండ్రులకు వివరించి అడ్మిషన్ల పెంపు కోసం సహకరించాలని కోరారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనుకయ్య,తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత తేజం,ఆర్మీ జవాన్, మురళి నాయక్ కి ఘన నివాళి





పాస్టర్:బి.ఆడమ్ : ఖమ్మంఖమ్మం జిల్లా బ్యూరో/మే 9(తరంగాలు) ఖమ్మం: సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం ,కాలి తండాకు చెందిన మురళి నాయక్ కాశ్మీర్లో 14 మందిని పాకిస్తాన్ ముష్కర్లను చంపి తాను భారత్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన మురళి నాయక్ కి పాస్టర్:ఆదాం(ఖమ్మం)ఘన నివాళి అర్పించారు.ఇది కన్నీరు ఆగని ఘటనన్నారు.ఈరోజు వేల మందిగా భారతదేశపు బార్డర్లో కంటికి నిద్ర లేకుండా భారతదేశాన్ని ఆర్మీ జవాన్లు కాపాడుతున్నారు కాబట్టే మనము ఇంట్లో ప్రశాంతంగా నిద్ర పోతున్నాం. ఇదే సమయంలో మన తెలుగు తేజం మురళి నాయక్ దేశ భద్రతలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం.తల్లిదండ్రులకు ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని ఆర్మీ కి పంపించడమే ఆ తల్లిదండ్రులు చేసిన చాలా గొప్ప విషయం అన్నారు.ఒక్క కుమారుడిని పోగొట్టుకుని ఆ తల్లిదండ్రులు ఎంత కడుపు షోకాన్ని అనుభవిస్తున్నారో మనం చూస్తున్నాం.యుద్ధ సమయంలో దేశ రక్షణ కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న సాయుధ బలగాలకు సెల్యూట్,జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ శ్రీ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రభువైన ఏసుక్రీస్తుని ప్రార్థిస్తున్నాము.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని,అలాగే వారి కుటుంభానికి ఏసుప్రభు ఓదార్పును ఇవ్వాలని కోరుకుంటున్నాం.యుద్ధ సమయంలో మన వీరులు ధైర్యసాహసాలకు వారి కుటుంబాలు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతలు.మనల్ని సురక్షితంగా ఉంచుతున్న సాయుధ భారత దేశ దళాలకు దేశ ప్రజలు గా రుణపడి ఉంట%శీ%.దేశ ప్రజల రక్షణ కోసం అహొరాత్రులు కష్టపడుతున్న సైనికులకు వందనాలు,వారి కుటుంబాలకు అండగా నిలబడదాం.జై భారత్.

# దండు శ్రీనివాస్ కు త్యాగరాయ గాన సభలో సన్మానం



కేసముద్రం,మే 09,( తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమినాపురానికి చెందిన దండు శ్రీనివాస్ కు తెలుగు భాష కు పట్టాభిషేకం అను కార్యక్రమం హైదరాబాద్ త్యాగరాయ గానసభ సన్మానం జరిగింది. తెలుగు భాషకు పట్టాభిషేకం కవిసమ్మేళనంలో వచన కవిత గానం చేసినందుకు గాను కేసముద్రం మున్సిపాలిటీ లోని అమీనాపురం కు చెందిన కవి, రచయిత దండు శ్రీనివాస్ ని ఉన్నత విద్యమండలి వైస్ చైర్మన్ మరియు నిర్వాహకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దండు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశభాషలలో తెలుగు అత్యంత మధురంగా ఉంటుందని, తెలుగు భాష కన్నతల్లి భాష అని ఈ సందర్భంగా కొనియాడారు.

# 4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి

రాష్ట్రవ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల

5 నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సీతారామ ద్వారా సాగునీరు సరఫరా

యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి,అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల



ఖమ్మం జిల్లా బ్యూరో/మే09(తరంగాలు) ఖమ్మం :సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి,ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్,జితేష్ వి.పాటిల్ లు,అశ్వారావుపేట,సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ,మట్టా రాగమయి లతో కలిసి,సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్,3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని,రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు,పినపాక నియోజకవర్గం తుమ్మల పల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు,కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని,పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని,అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని,అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు,ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని,ప్రభుత్వం రాజీవ్ కెనాల్,యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్విని యోగం కావాలని అన్నారు.ఖమ్మం ,కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని,దీనిని పూర్తి చేయాలని అన్నారు.సత్తుపల్లి,పినపాక,మధిర,వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు.వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు.నాగార్జునసాగర్ నీళ్లు రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు. సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని,నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు.క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు.ప్రతి సమస్య వెంటనే పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని,అటవీ అభ్యంతరాలు, భూసేకరణ ,లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరిం చాల న్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ ఎ.శ్రీనివాస రెడ్డి,ఎస్ఇ ఎస్.శ్రీనివాస రెడ్డి,ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి,ఎస్డీసి ఎం.రాజేశ్వరి,కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్ గౌడ్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి నిర్మాణ పనులకు ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ, ఇంకా చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపు, తదితర అంశాలపై సమీక్ష



హనుమకొండ ప్రతినిధి, మే 09,తరంగాలు: హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజీఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణి లతో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ లో మంచిర్యాల నుండి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుండి విజయవాడ వరకూ (నాగపూర్ -విజయవాడ) నిర్మించే 163జి గ్రీన్ ఫీల్డ్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపు లు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ రెండో దశ ప్రాజెక్ట్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరస్వతి పుష్కరాల తరువాత భూసేకరణ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. భూసేకరణ పెండింగ్ లో ఉన్న ప్రాంతాల రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించి పరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణలో భాగంగా రైతులతో అధికారులు మాట్లాడి పరిహారం చెల్లించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంవత్సరం పది ఫలితాల్లో మహబూబబాద్ జిల్లానే మొదటి స్థానంలో ఉండాలి

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్



మహబూబాబాద్, మే09, (తరంగాలు) ఈ ఏడాది పది ఫలితాల్లో మహబూబబాద్ జిల్లా మొదటి స్థానంలో నిల్వటంతో ఎమ్మెల్యే మురళీ నాయక్ హర్షం వ్యక్తం చేసారు.స్థానిక క్యాంప్ కార్యాలయంలో డిఇఓ,ఎంఈఓ లతో సమావేశంఅయ్యారు.ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి పది ఫలితాల్లో 99.29 శాతంతో జిల్లాను మొదటి స్థానంలో నిలపటంతో అధికారులను అభినందించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా 100శాతం ఉత్తీర్ణలతో ఫలితాలు వెలువడే విధంగా చూడాలి అని పలు సూచనలు విద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇంటి ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎక్కువ సంఖ్యలో చేరే విధంగా విద్యార్థులను తల్లితండ్రులను అవగాహన కల్పించాలి అని అన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాల విషయంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు..

# రాణి రుద్రమ దేవి మినీ గూడ్స్ యూనియన్ అధ్యక్షుడిగా అజ్మీరా రమేష్ నియామకం




కేసముద్రం,మే 09, (తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ అధ్యక్షుడిగా అజ్మీర రమేష్ ను నియమించినట్లు సంఘం బాధ్యులు తెలిపారు.ఈ సమావేశం సంఘం అధ్యక్షులు బండి సంతోష్ అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశమునకుసంఘం గౌరవ అధ్యక్షులు కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ కార్మికులందరూ తమ హక్కుల కొరకు సమిష్టిగా పోరాడాలని అదేవిధంగా ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కేసముద్రం విలేజ్ కు చెందిన అజ్మీర రమేష్,ఉపాధ్యక్షులుగా కాసు సాయి యాదవ్, కార్యదర్శిగా బానోత్ యాకూబ్,కోశాధికారిగా కొడారి సాగర్ ను గౌరవ సలహాదారులుగా కనుకుల రాంబాబు,అరిగే విజేందర్,కొమ్ము నరేష్,మునుకుంట్ల నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోఅజ్మీర దీప్లా,కొమ్ము కుమార్,కంచ రాములు,గంధం శ్రీను,బోనగిరి శ్రీను,గోగు సతీష్,బానోత్ రాము,ఎస్కే పాషా,ఎండి షబ్బీర్,భూక్య పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 1,07,000 సీఎంఆర్ చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట మే 9 (తరంగాలు) చెన్నారావుపేట మండలంలోని శుక్రవారం అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. ఆదేశానుసారం మొత్తం 1,07,000 రూపాయాల విలువ చేసే చెక్కులు నేరుగ లబ్ధిదారులకు చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్ పంపిణీ చేయడం జరిగింది

లబ్ధిదారుల వివరాలు

1) పెండ్లి దేవేంద్ర 38000

2) అమడగాని కుమారస్వామి 25000

3) శీలం శంకర్ 44000

వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆఫీసు వారు పెద్ద మనసుతో అనారోగ్యం గా ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి అనే ఉద్దేశం తో చెక్కులను మంజూరు చేసి పంపగా వాటిని శుక్రవారంఅందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కదుదూరి సంపత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్, ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి, అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి బాపూజీ, పురుషుల సంఘం అధ్యక్షులు మురహరి, రవి, దామోదర్ రెడ్డి, చిరంజీవి ,రాములు ,కుమారస్వామి, అనిల్ ,ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు.



పాలేరు ఆర్సీ 09మే (తరంగాలు ). భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మరింత విజయవంతం కావాలని కోరుతూ శ్రీ శ్రీ శ్రీ ఘణపేశ్వరాలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత దేశానికి విజయం లభించాలని, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యేక సంకల్పంతో ఘణపేశ్వ రాలయం లోపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...దేశ రక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భగవంతుడిని ప్రార్థించాం. సైనికులు సురక్షితంగా తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని డబ్బు తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా కలెక్టర్ సమీక్ష

మహబూబాబాద్, మే 09, (తరంగాలు)జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ సబ్ సెంటర్స్ లలో సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి వేగంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించడానికి పక్కా ప్రణాళికతో వెళ్తుందని తెలిపారు.జిల్లాలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, టీబి నివారణకు చర్యలు తీసుకోవాలని,హెచ్ఐవి నియంత్రణ కు పకడ్బందీ ముందస్తు ప్రణాళికలు తీసుకోవాలని, ఎన్సిడి, హై బీపీ, షుగర్, ఇమునేషన్, ఈసిల్, ఆమ్స్ సెంటర్స్, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, ఆర్ బి ఎస్ కే పథకం అమలు, తదితర వైద్య సేవలకు సంబంధించి ప్రోగ్రాం అధికారులు ప్రతినెల షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.శ్యామ్,మ్యామ్ పిల్లలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత అంగన్వాడి సెంటర్ల ద్వారా చర్యలుతీసుకోవాలన్నారు.అన్ని వసతి గృహాలలో సెలవుల అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వారిపై ఎప్పటికీ గమనిస్తూ ఉండాలని అన్నారు, వారి యొక్క వైద్య పరీక్షల నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎలాంటి గైరాజరు లేకుండా విధులు నిర్వహించాలని, సంబంధిత సమయాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని సూచిం చారు.ప్రస్తుత వేసవి నేపథ్యంలో తగిన ఏర్పాట్లను నిర్వహిస్తూ ముందస్తు వర్షాకాలం నేపథ్యంలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రజలకు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్స్ సారంగపాణి, సుధీర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు,




విజయ్ కుమార్, శ్రావణ్, వోబిలిశెట్టి రామకృష్ణ, అనిల్ గోపి తదితరులు ఉన్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కు మాతృవియోగం

- నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ బాధ్యులు.



కూసుమంచి, 09మే (తరంగాలు) : కూసుమంచి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బోనగిరి లక్ష్మీనరసింహారరావు మాతృమూర్తి వెంకటవీరమ్మ శుక్రవారం మరణించగా, కూసుమంచి ప్రెస్ క్లబ్ బాధ్యులు వెంకటవీరమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా నరసిహారావు కుటుంబానికి ధైర్యం చెప్పారు. మండల విలేకరులు పెంద్ర అంజయ్య, మేడవరపు.రామబ్రహ్మం, గోవిందరెడ్డి, వేముల జనార్దన్ రావు, కొండా శ్రీనివాసరావు, నాగార్జున్, జిల్లపల్లి వెంకట్, కొలికపొంగు సతీష్, గరిణె నాగేశ్వరావు పాల్గొని ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు.

# విశిష్ట సేవారత్న అవార్డు గ్రహీత దామళ్ల సత్యం

**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి హైమావతి చేతుల మీదుగా అవార్డు పురస్కారం**

**విశిష్ట సేవ రత్న అవార్డు గ్రహీత దామల్ల సత్యనారాయణ,రామారావు,**




ఖమ్మం ప్రతినిధి, మే 09,తరంగాలు

:హ్యూమన్ రైట్ చైర్మన్ హైమావతి ,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి చేతుల మీదుగా దామల్ల సత్యనారాయణ విశిష్ట సేవారత్న అవార్డు అందుకున్నారు.మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థా పకులు చలమల హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమాజ ంలో వివిధ రంగాల్లో సేవలు అందించినదుకు వారి సంఘం ఆధ్వర్యంలో విశిష్ట సేవా రత్న అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి హాజరై మాట్లాడుతూ రానున్న రోజుల్లో సమాజంలో మరిన్ని సేవలు అందించాలని అన్నారు.ఈ అవార్డు ప్రకటించి నందుకు అవార్డు గ్రహీత విశిష్ట సేవ రత్న అవార్డు గ్రహీత తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యనారాయణ వారికి వారి సంఘుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలమానాడు జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు వారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# భారత సైనికులారా మేమంతా మీ వెంటే

**ఎమ్మెల్యే డా. మురళీ నాయక్**

**ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో**

**ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**



మహబూబాబాద్, మే09, (తరంగాలు) మహబూబాబాద్ పట్టణంలోని ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ఎమ్మార్వో ఆఫీస్ నుండి నెహ్రూసెంటర్ వరకు టియుడబ్ల్యూజే-143వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత సైనికులారా మేమంతా మీ వెంటే అంటూ ర్యాలీలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మందుల రఘు,రామకృష్ణ రెడ్డి,కట్ల రాజు,గుట్టయ్య, కిరణ్, తో పాటు తదితరులు ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకుల, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు..

# డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ద బెస్ట్ స్టేజ్ యాక్టర్ ఆఫ్ ద ఇయర్అవార్డు ప్రధానం





మఠంపల్లి తరంగాలు ప్రతినిధి మఠంపల్లి మండల కేంద్రంలో కళా ప్రపూర్ణ డాక్టర్ నట శ్రీ గుంటి పిచ్చయ్యకు కళా ప్రదర్శనకు జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగ ద బెస్ట్ స్టేజ్ యాక్టర్ ఆఫ్ ద ఇయర్ 2025 అవార్డు ప్రధానం సికింద్రాబాద్లో హరిహర కళాభవన్ నందు జరిగిన జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ వేడుకలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇటీవల షార్ట్ ఫిలిం స్టేజ్ యాక్షన్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ందుకు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య విశిష్ట సేవలకు జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఐదవ వార్షికోత్సవం డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ద బెస్ట్ స్టేజ్ యాక్టర్ 2025 అవార్డు ప్రముఖ సినీ నటుల పృథ్వీ , పుష్ప కేశవ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు సినీ ప్రముఖులు టీవీ ఆర్టిస్టులు పాల్గొన్నారు ఈ అవార్డు రావడం పట్ల స్థానిక విద్యుత్ సిబ్బంది అభినందనలు తెలిపారు జబర్దస్త్ యాక్టర్ రచ్చ రవి మాట్లాడుతూ కళాకారులను అభినందించారు

## రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ భౌతిక దేహానికి నివాళులర్పించిన

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు...



హనుమకొండ ప్రతినిధి, మే 09,తరంగాలు: అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ చంద్రపాలకల ప్రభాకర్ భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు నివాళులర్పించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55 డివిజన్ భీమారాం ఆనం దనగర్ కాలనీ కి చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ చంద్రపాలకల ప్రభాకర్ అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెళ్లి ప్రభాకర్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే వెంట రిటైర్డ్ పోలీస్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, దేవరకొండ అనిల్, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పైడిపాల రఘుచందర్, బైరి లింగమూర్తి, గడ్డం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవానికి "ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు కు ఆహ్వానం"



ఐనవోలు, మే 09,తరంగాలు: ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఆవరణలోని నూతన శ్రీ ఎల్లమ్మ దేవాలయం నందు ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ను దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆహ్వానించారు.శుక్రవారం హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయ అర్చకులతో కలిసిదేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,అర్చకులు ఉప్పుల శ్రీనివాస్, నందనం భాను ప్రసాద్ శర్మ తదితరులు ఉన్నారు.

### భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

### ఐపిఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన బిసిసిఐ

న్యూఢిల్లీ,మే9:ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేమో చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.

### ఢిల్లీ ఎపి భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

అమరావతి,మే9 భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపధ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశారు. పాకిస్తాన్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు-చేయడం జరిగిందని సీఎం వెల్లడించారు. కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ వివరాలు ..011-23387089, 9871999430, 9871999053అదనపు సమాచారం లేదా సహాయం కొరకు ...ఎం.వి.ఎస్. రామారావు, డిప్యూటీ- కమిషనర్ - 98719 90081, వి. సురేష్ బాబు.. లైజన్ ఆఫీసర్ - 9818395787లను సంప్రదించవచ్చని సూచించారు.

# సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు

## ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారాలు- రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ



న్యూఢిల్లీ,మే9: పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో -టె-రిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు- ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టె-రిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం.

వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. -టె-రిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ట పురస్కారాలను అందుకొన్నారు.

## యుద్ధవార్తల కవరేజ్‌లో జాగ్రత్తలు

### సంయయమనంతో నడుచుకోవాలన్న రక్షణశాఖ

న్యూఢిల్లీ,మే9 దేశ భద్రతకు సంబంధించిన యుద్ధవార్త సేకరణలో జాగ్రత్తగా ఉండాలని జర్నలిస్టులకు రక్షణశాఖ హెచ్చరించింది. అడుగడుగునా ప్రమాదం పొంచివున్న సమయంలో జాగరూకత తో విధులునిర్వహించాలని సూచించింది. ఆపరేషన్ వార్తలు, దళాల కదలికల కవరేజీల విషయంలో మీడియా కొంత సంయమనం పాటించాలని రక్షణశాఖ ఓ ప్రకటనలో సూచించింది. 'భద్రతా దళాల ఆపరేషన్ల ఫలితాలను ప్రభావితం చేసే సమాచారాన్ని వెల్లడిస్తే.. వారి ప్రాణాలకు ముప్పు కూడా రావచ్చు. గతంలో కూడా కార్గిల్ యుద్ధం, 26/11 దాడులు, కాందహార్ హైజాక్ ఘటనలు అత్యుత్సాహపు రిపోర్టింగ్‌కు నిదర్శనగా నిలిచాయి. కేబుల్ టెలివిజన్ చట్టం ప్రకారం.. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల సమయంలో కేవలం అర్హత ఉన్న అధికారి సమయానుసారం బ్రీఫింగ్స్ ఇచ్చేందుకు అర్హులు. ఈ క్రమంలో అందరూ అప్రమత్తంగా వ్యవహరించి.. సున్నితంగా, బాధ్యతాయుతంగా కవర్ చేయాలని పేర్కొంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఆపరేషన్ సిందూర్ వేళ తప్పుడు వార్తలు ప్రచారంలోకి రాకుండా చర్యలు తీసుకొంటోంది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్‌లు నిర్వహిస్తోంది. ఇంతకుముందు గుజరాత్‌లోని పోర్టు సహా, జలంధర్‌లో డ్రోన్, క్షిపణి దాడుల దృశ్యాలంటూ సోషల్ మీడియాలో పాక్ అనుకూల వ్యక్తులు వీడియోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. వీటిని భారత్ తిప్పికొట్టింది. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి.. అవన్నీ అవాస్తవేమనని తేల్చింది.

### యుద్ధం వేళ..పాక్ అసత్యప్రచారాలు

న్యూఢిల్లీ,మే9 భారత్, పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్ మీడియా, సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలకు తెరలేపాయి. పెద్ద ఎత్తున అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖులు సైతం తప్పుడు వీడియోలను, ఫొటోలను పోస్టు చేస్తున్నారు. భారత ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు ప్రచారాలపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఉక్కుపాదం మోపుతోంది. నిజా నిజాలను బయటపెడుతోంది. మహ్మద్ అలీ రెజా రజు అనే వ్యక్తి తన ట్విటర్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశాడు. ' బ్రేకింగ్ .. ఇండియాలోని జమ్మూ ఎయిర్ బేస్‌లో చాలా చోట్ల ప్రభావం పడ్డట్టు-తేలింది' అని రాసుకొచ్చాడు. దానిపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చేసింది.

## దేశరాజధాని ఢిల్లీలో అప్రమత్తం

న్యూఢిల్లీ,మే9 భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఏదైనా అత్యవసర పరిస్థితులను తలెత్తితే వాటిని ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాల్లో రాత్రి కరెంటు కట్, స్కూళ్ల మూత, ఉద్యోగులకు సెలవులు రద్దు వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం, కంట్రోల్ రూమ్‌లు, అనేక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్ల ఏర్పాటు-, మాక్ డ్రిల్స్ నిర్వహించడంలో దేశ రాజధాని నిమగ్నమైంది.

రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు- కీలక స్థావరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీగా ఉండే మార్కెట్లు-, రైల్వే స్టేషన్లు, మాల్స్, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘాను పెంచారు. ఎటు-వంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు వీలుగా 11 జిల్లాలను సంసిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు- నగర వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు వీలుగా సైరన్లను ఏర్పాటు చేసే పనిలో పడ్డారు.

## శాంతిని కోరుకోవడమంటే హానిని అంగీకరించినట్లా

### పాక్‌తో ఉద్రిక్తతల వేళ నటి రష్మిక పోస్ట్




హైదరాబాద్,మే9 శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు.

దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటు-న్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉండాలన్నారు.

ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

## తిరుమలలో మరోమారు కలకలం

తిరుమల,మే9 భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే తిరుమలలో మరోసారి కలకలం రేగింది.. శుక్రవారం ఉదయం నుంచి శ్రీవారి ఆలయం మీదుగా ఐదు విమానాలు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది.. ప్రతి నిత్యం తిరుమల కొండ పై ఆలయానికి సమీపంలో తరుచూ విమానాలు వెళ్తుండడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .. ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎటువంటి రాకపోకలు సాగకూడదు.. దీనిపై టీటీడీ ఆగమ పండితులు ప్రతీసారి చెబుతా వస్తున్నారు.. కానీ, తిరుమల కొండ గగనతలంలో తరుచూ విమానాలు వెళ్తున్నాయి..




సెన్సెక్స్ ఈ రోజు గరిష్ట స్థాయి నుండి దాదాపు వెయ్యి పాయింట్లు పడిపోయింది, నిఫ్టీ 24,250 కంటే దిగువకు చేరుకుంది. మార్కెట్ క్షీణతకు కీలక కారణాలలో అమెరికా మాంద్యం భయాలు ఉన్నాయి.అమెరికా ఆర్థిక మాంద్యం, భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు ఇవాళ (శుక్రవారం) భారత స్టాక్ మార్కెట్ పై బాగా ప్రభావం చూపాయి. పైన ఉదహరించిన కారణాలు మార్కెట్లో పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో ఈక్విటీ బెంచ్‌మార్క్‌లు భారీ ప్రారంభ లాభాలను వదులుకోవాల్సి వచ్చింది.

మధ్యాహ్నం గం.12.30 సమయంలో భారత మార్కెట్ సూచీలు, సెన్సెక్స్, నిఫ్టీ తదితరాలు భారీ నష్టాన్ని చవిచూసి అనంతరం కోలుకుంటున్నాయి.
ఈ ఉదయం మంచి లాభాలతో ప్రారంభమైన తర్వాత, బీఎస్ఇ సెన్సెక్స్ 935.69 పాయింట్లు లేదా 1.16 శాతం పెరిగి 81,177.93 ఇంట్రాడే గరిష్ట స్థాయికి చేరుకుంది. అయితే, ఇండెక్స్ తరువాత రెడ్ లోకి జారిపోయింది. రోజు గరిష్ట స్థాయి నుండి 1,009.34 పాయింట్లు క్షీణించి, మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో 80,168.59 తగ్గింది. అటు, నిఫ్టీ కూడా




254.95 పాయింట్లు పడిపోయి, దాని గరిష్ట స్థాయి నుండి 24,238.50కి చేరుకుంది.

# పసిడి ప్రియులకు షాక్..

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు..




నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 99600 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91300 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74700 దగ్గర ట్రేడ్ అయింది.కరోనా లాక్‌డౌన్‌కు ముందు బంగారం ధరలు 30 వేల దగ్గర ఉన్నాయి. లాక్‌డౌన్ ఎత్తేసే సమయానికి 40 వేలు దాటాయి. దాదాపు నాలుగేళ్లలో బంగారం ధరలు ఊహించని విధంగా పెరిగిపోయాయి. ఇప్పుడు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. అంటే నాలుగేళ్లలో 60 వేల రూపాయలు పెరిగింది. వారం క్రితం వరకు బంగారం ధరలు బాగా తగ్గాయి. బంగారం కొనాలనుకునే వారు హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకున్నారు. అయితే, బంగారం ధరలు మళ్లీ పెరగటం మొదలెట్టాయి. ఇక ఇప్పట్లో తగ్గేలా కనిపించటం లేదు.

బంగారం ధరలు ఇలా..

నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 99600 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91300 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74700 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారంపై ఏకంగా 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఈ రోజు 99610 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91310 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74710 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# కేంద్రానికి ఆర్‌బీఐ బంపర్ బొనాంజా




న్యూఢిల్లీ: భారత ప్రభుత్వానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మరోసారి బంపర్ బొనాంజా ప్రకటించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రానికి ఆర్‌బీఐ రూ.3.5 లక్షల కోట్ల వరకు డివిడెండ్ చెల్లించే అవకాశం ఉందని కోటక్ మహీంద్రా బ్యాంక్ అంచనా వేయగా.. ఈ మొత్తం రూ.3 లక్షల కోట్ల స్థాయిలో ఉండవచ్చని ఐడీఎఫ‌సీ ఫస్ట్ బ్యాంక్ భావిస్తోంది. ఈసారి ఆర్‌బీఐ నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్ లభించవచ్చన్న ప్రభుత్వ బడ్జెట్ అంచనా కంటే అధికమిది. అంతక్రితం ఆర్థిక సంవత్సరానికి (2023-24) గాను ఆర్‌బీఐ అందరి అంచనాలకు మించి రూ.2.1 లక్షల కోట్ల మిగులు నిధులను కేంద్రానికి బదిలీ చేసింది. ఈసారి నిధుల బదిలీ గతసారితో పోలిస్తే కనీసం 50 శాతం మేర పెరగవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఫారెక్స్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కమీషన్లు, విదేశీ కరెన్సీ ఆస్తులు, ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీ ఆదాయం, కరెన్సీ ముద్రణ రుసుము రూపంలో ఆర్‌బీఐకి ఆదాయం సమకూరుతుంది. అందులో నుంచి అవసరమైన కేటాయింపులు జరిపిన అనంతరం మిగిలిన నిధులను ఆర్‌బీఐ కేంద్రానికి డివిడెండ్ రూపంలో బదిలీ చేస్తుంది. ఈనెలాఖరుకల్లా ఆర్‌బీఐ డివిడెండ్‌ను ప్రకటించనుంది. వృద్ధి మందగమనం నేపథ్యంలో ఈ ఏడాది పన్ను వసూళ్లు బడ్జెట్ లక్ష్యం కంటే తగ్గడంతో పాటు మార్కెట్ ఒడుదుడుకుల కారణంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయం (డిజిన్వెస్ట్‌మెంట్) ద్వారా కేంద్రం అనుకున్న మేరకు నిధులు సమీకరించలేకపోవచ్చు.

# ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయకండి..!

## భారత్-పాక్ దాడులపై రోహిత్ శర్మ




భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్ని విషయం తెలిసిందే. ఒక రకంగా రెండు దేశాల మధ్య అనధికారిక యుద్ధం మొదలైందని నిపుణులు అంటున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడికి యత్నించింది. కానీ, వాటిని భారత్ తిప్పికొట్టింది. ఆ తర్వాత భారత్ పాక్‌పై దాడి చేసినట్లు ఇప్పటి వరకు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. వాటిలో 90 శాతం ఫేక్ వీడియోలు, ఏఐ జనరేటెడ్ వీడియోలు అంటూ కొంతమంది ఫ్యాక్ట్ చేసి నిరూపిస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఫేక్ వీడియోలతో పాటు, పాకిస్థాన్ దాడులను తిప్పికొడుతూ, పాక్‌పై దాడి చేస్తున్న సాయుధ దళాల గురించి కూడా రోహిత్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గడిచే ప్రతి క్షణం, తీసుకునే ప్రతి నిర్ణయంతో నేను మన భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నావికాదళం పట్ల చాలా గర్వంగా ఉన్నాను. మన యోధులు మన దేశ గౌరవానికి అండగా నిలుస్తున్నారు. ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండటం, నకిలీ వార్తలను వ్యాప్తి చేయకుండా లేదా నమ్మకుండా ఉండటం ముఖ్యం. అందరూ సురక్షితంగా ఉండండి!" అంటూ ట్వీట్ చేశాడు.

# టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ!


## కోహ్లీవైపే మొగ్గు చూపుతున్న సెలెక్టర్లు



టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా మళ్లీ విరాట్ కోహ్లీ బాధ్యతలు చేపట్టనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలకడంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనేది చర్చనీయాంశంగా మారింది. జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ పేర్లు వినిపిస్తున్నా.. సెలెక్టర్లు విరాట్ కోహ్లీవైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రాకు సారథ్య బాధ్యతలు దక్కాల్సింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా.. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఈ పర్యటనలో 32 వికెట్లు తీసి కెప్టెన్సీ బాధ్యతలు తన ప్రదర్శనకు అడ్డంకి కాదని నిరూపించుకున్నాడు. సారథిగా ఉంటే మరింత మెరుగ్గా రాణిస్తానని చాటి చెప్పాడు. కానీ బౌలర్‌గా ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెట్టే క్రమంలో వెన్ను గాయానికి గురై జట్టుకు దూరమయ్యాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేకపోయాడు.ఈ గాయం నేపథ్యంలో బుమ్రాను లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా తప్పించేందుకు సిద్ధమయ్యారని వార్తలు వచ్చాయి. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా.. ఇంగ్లండ్ పర్యటనలో 5 టెస్ట్‌లకు ఐదు మ్యాచ్‌లు ఆడలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ పేర్లను కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు.ఐపీఎల్‌లోనూ గుజరాత్ టైటాన్స్‌ను అద్భుతంగా నడిపిస్తున్నాడు. అయితే సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించే అనుభవం అతనికి లేదని సెలెక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. అది అతని ఆటపై ప్రభావం చూపనుంది. రిషభ్ పంత్ పరిస్థితి కూడా అదే. ఈ క్రమంలోనే అనుభవం కలిగిన విరాట్ కోహ్లీకే మళ్లీ టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది.హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కోహ్లీ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల చెపట్టేందుకు విరాట్ కోహ్లీ విముఖత చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కనీసం ఇంగ్లండ్ పర్యటన వరకైనా కెప్టెన్‌గా వ్యవహరించాలని కోహ్లీని సెలెక్టర్లు ఒప్పిస్తున్నట్లు సమాచారం. టెస్ట్‌ల్లో అత్యంత విజయవంతమైన భారత కెప్టెన్లలో విరాట్ కోహ్లీ టాప్‌లో ఉన్నాడు. అతని సారథ్యంలో భారత్ 68 మ్యాచ్‌లు ఆడి 40 విజయాలు సాధించింది. మరో 11 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. కెప్టెన్‌గా కోహ్లీ టెస్ట్‌ల్లో 5,864 పరుగులు చేశాడ

# ఐపీఎల్ నిరవధిక వాయిదా..!

## ఉద్రిక్త పరిస్థితుల్లో బీసీసీఐ కీలక నిర్ణయం



ఐపీఎల్ 18వ సీజన్ నిరవధికంగా వాయిదా వేసినట్లు బీసీసీఐ ప్రకటించింది. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ తెలిపింది. ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారుతుంది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీపడకూడదన్న ఉద్దేశ్యంతోనే వాయిదా వేసినట్లు బీసీసీఐ అధికారులు తెలిపారు. ఓ వైపు దేశం యుద్ధం చేస్తుంటే..ఇలాంటి సమయంలో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం సరైంది కాదని వెల్లడించింది. ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, మ్యాచ్ భద్రతా కారణాలవల్ల మధ్యలోనే రద్దు చేసిన విషయం తెలిసిందే. నేడు లఖ్ నవూ, ఆర్సీబీ మధ్య లఖ్ నవూలోని ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సింది. టోర్నీని వాయిదా వేసినప్పటికీ ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారనేది మాత్రం బీసీసీఐ ఇంకా వెల్లడించలేదు. కాగా భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అందరూ ఊహించినట్లుగానే ఐపీఎల్ నిరవధికంగా వాయిదా పడింది. ధర్మశాలలో ఉన్న పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లను సిబ్బందిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించేందుకు మొదట ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది బీసీసీఐ. వందేభారత్ లో తరలించేందుకు రెడీ అయ్యింది. అయితే తాజా కథనాల ప్రకారం..ఆ రైలు వెళ్లేందుకు రైల్వేశాఖ అనుమతి లేకపోవడంతో పఠాన్ కోట్ మీదుగా వెళ్లాల్సిన నేపథ్యంలో రిస్క్ తీసుకోదలుచుకోలేదని రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో మరో విధంగా ఆటగాళ్లను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది బీసీసీఐ . బస్సుల్లోనే ఢిల్లీకి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

## లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే -టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్స్ట్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.



## మావారికి నేను హీరోయిన్ అని తెలీదు

అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్ కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రపోజ్ చేయగా ఆమె ఒకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను.



## సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

### థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది.




## సరదా..సరదాగా సాగిన ట్రియాంగిల్ లవ్ యూవీ..సింగిల్




శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ -ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది.

## అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు



శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు



## కింగ్డమ్‌ను ఢీ కొంటున్న భైరవం

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో రూపొందిన మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం భైరవం రిలీజ్ డేట్‌ను శు క్రవారం సాయంత్రం ప్రకటించారు.కింగ్డమ్‌ను ఢీ కొంటున్న భైరవం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మంచు మనోజ్ నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో



తమిళ చిత్రం సూరి నటించిన గరుడ చిత్రానికి రీమేక్‌గా వస్తోన్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం భైరవం ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన పోస్టర్లు, యాక్షన్ టీజర్, రెండు పాటలతో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నాంది ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించగా పెన్ స్టూడియోస్ డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు.